**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


ప్రచురణార్థం/ ప్రసారార్థం:

విజయవాడ,
తేది : 1 సెప్టెంబర్, 2020.

**ఉచిత విద్యుత్ యధాతథంగా కొనసాగించాలి**

**జివో నెం.22ను వెనక్కు తీసుకోవాలి.**

ప్రస్తుతం రాష్ట్రంలో అమలు జరుగుతున్న ఉచిత విద్యుత్ పథకాన్ని యధాతథంగా కొనసాగించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తోంది. పంపుసెట్లకు మీటర్లు బిగించి, ఆ రీడింగు ప్రకారం రైతులే వ్యవసాయ విద్యుత్ బిల్లులు నేరుగా డిస్కంలకు చెల్లించాలన్న నిబంధనను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడానికి పూనుకుంటోంది. డిస్కం లకు ప్రస్తుతం ప్రభుత్వమే నేరుగా సబ్సిడీ చెల్లిస్తోంది. అదే విధానాన్ని కొనసాగించాలని సిపిఎం కోరుతోంది. ప్రభుత్వం జివొ 22 ద్వారా ఈ రోజు ప్రకటించిన విద్యుత్ నగదు బదిలీ పథకం వలన రైతులకు భారం పడుతుంది. సంక్షోభంలో ఉన్న రైతాంగానికి తీవ్ర నష్టం కల్గిస్తుంది. అదనంగా విద్యుత బిల్లులు చెల్లించే బాధ్యత చుట్టుకుంటుంది.

ఉచిత విద్యుత్ రైతులు, ప్రజలు పోరాడి సాధించుకున్న హక్కు. ఇదెవరి దయాధర్మమూ కాదు. దానికి కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తూట్లు పొడవడానికి పూనుకుంటే ప్రజల తరపున నిలబడి అడ్డుకోవలసినది పోయి రాష్ట్ర ప్రభుత్వమే అమలు చేయడానికి పూనుకోవడం క్షంతవ్యం కాదు. తక్షణమే ఈ జివొ నెం.22ను వెనక్కు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి